Acc. No: 28046

విశ్వ యోగము - 2
(నీ లోకి నీ అవలోకనం)

IVERSAL YOGA-2: INTROSPECTION)
(Look Into Thyself)

1367 | UPL
ROP

స్విభ్యోఽధికో యోగీ, జ్ఞానిభ్యోఽపి మతోఽధికః
ర్మిభ్యశ్చాధికో యోగీ, తస్మాద్ యోగీ భవార్జున
(భగవద్గీత - 6-46)

ాగి తపస్వుల కంటే గొప్పవాడు. జ్ఞానుల కంటే
ప్పవాడు. కర్మిష్ఠుల కంటే కూడా గొప్పవాడు.
ందువలన ఓ అర్జునా! నువ్వు యోగివి కమ్ము!"

రచయిత
పౌరాణికరత్న
మహాపురాణాంధ్రీకరణచణ
శ్రీ మట్టుపల్లి శివ సుబ్బారాయ గుప్త

రూ. 45-00

ర్వస్వామ్య సంకలితము.
ౖథమ ముదౖణము
•వనామ సంవత్సరము
994

Acc No. 28046

UNIVERSAL YOGA-2; INTROSPECTION
(Look Into Thyself)

1'45
SIV

By
"Pouranika Ratna"
"Maha purna Andhrikaranachana"
Sree Mattupalli Siva Subbaraya Gupta
Kottapet, GUNTUR-522 001. ph. 23827.

పుస్తకములు దొరకు ప్రదేశములు

1. శివా యింజనీరింగ్ కంపెనీ
స్టేషన్ రోడ్, గుంటూరు.
ఫోన్ : 20827

2. విశ్వమందిరం
కృష్ణనగర్, 3వ లైను
గుంటూరు.

కృతిసమర్పణ

•శర్యగోత్రభవుడై; భక్తి ప్రపుల్లాత్ముడై
వార విచార ధీరమతివై, సౌజన్య పాథోధివై,
మాంకితశాంతపూర్ణహృదుడై చెన్నొందుధర్మాత్ముడన్
ఖ్యాతి గడించినావు జగతిన్ వాత్సల్యరమ్యాకృతీ!

అక్షరజ్ఞాన మెరుగని అర్భకుడను
విషయవాంఛా కరాగ్రస్థ విచలమతిని
నన్నొక "మనిషి"గా జేసినారు మీరు!
ఏ మొసంగినన్ తీర దీ ఋణము తండ్రి

కొత్తపేటను గ్రాలు "కోదండరామాల
యము" నీ ఉదారత నెరుక పరచు;
"కన్యకా భగవతీ పుణ్యమందిరము" నీ
భక్తి విష్ఫలు బట్టబయలు జేయు;
"గాడీయమఠము" నీ కారుణ్యమయ చారు
గాథావళిని త్రవ్వి గంపకెత్తు;
తత్వార్థపేటి "గీతామకరందమ్ము"
నీవలె నవ్వువెన్నెలలు విరియు

ఇంట నే మూల జూచిన నీవు నిలచి
నన్ను పిలుచుచున్నట్లు కన్పట్టు చుండు;
పరమ పదమునుగై కొన్నవాడ వయ్యు
నడుగ డుంగున కన్పింతు వయ్యా! తండ్రి!

ు యెడందకు నెడదగా మెలగుచున్న
అమ్మ 'లో' మిమ్ము దర్శింతు నహరహమ్ము !
ు రపుడు నడచిన రహదారిలోనె
పిన కొలంది నడయాడుచుంటి నిపుడు !

వు కోరిన యంత నీ మాటగా "ఆంధ్ర
బ్రహ్మవైవర్తంబు" వ్రాసినాను;
వు బోధించిన "నిష్కామ యోగమ్ము"
"విశ్వయోగమ్ము"గా పేర్చినాను;
వు చూపిన త్రోవనే పట్టి ఆత్మ ద
ర్శించగా యాత్ర సాగించినాను.
వు దోగిన భక్తి నిర్ఝరిలో మున్గి
వరపునీతుడ నౌచు పరగినాను.

ంతిదినము క్రమశిక్షణ రంగరించి,
గ్గబోసి, పెంచితివి మహోత్సుకతను;
మహాశీస్సు లందుకొంటిని మహాత్మ !
ను "నేను"గా తెలుసుకొన్నాను తండ్రి !

్వయోగీంద్రు హృదయాన వెలసినట్టి
వ్యజ్యోతి స్స్వరూప ! శాంతి ప్రభాస !
ృదయ ముప్పొంగగా సమర్పించుచుంటి
తిని గ్రహియించి ఆశీస్సు లీయవయ్య !!

— మట్టుపల్లి శివసుబ్బారాయ గుప్త

4. రచయిత తల్లితండ్రులు

ఓం శ్రీ సాయిరాం గురుదేవదత్త శుభమస్తు

దివ్యాశీస్సులు

యోగమనగా కలయిక. వ్యక్తిగత మనస్సు (Personal ,) విశ్వమనస్సు(Cosmic Mind)తో కలయికఏర్పడటమే నుసంధానం గావించటమే యోగము. అదియే జీవాత్మ త్మల సంయోగము. శాస్త్రజ్ఞులు మానవ జీవన పరిణామ గురించి చెప్తూ, మనిషిజీవనం ఏకకణ జీవినుండి ప్రారంభ క్రమంగా పరిణామంచెందుతూ, మనిషిగా రూపాంతరము ట్లు చెప్తున్నారు. మనిషితో శాస్త్రజ్ఞులు ఆగిపోయారు. మనిషి అతని జీవన పరిణామ మేమిటో వారు యోచించలేదు. కనేలేదు. కానీ, మన సనాతన ఋషులు, యోగులు దానిని శోధించటమే గాక, సాధనలో, అనుభవములో మును తెలుసుకొని విశ్వశక్తితో సమైక్యము కావటమే మాన వితలక్ష్య మని చాటి చెప్పారు

మనిషి పరిపూర్ణ మానవునిగా రూపుదిద్దుకొని, దివ్యత్వము పయనించి, దివ్యభావనలతో సంచరించి, తన వ్యక్తిగత స్సు విశ్వమనస్సుతో అనుసంధానంచేసి, విశ్వశక్తితో సంయో చెందటమే మానవుని యొక్క జీవిత లక్ష్యము. అదియే యోగము! అదే శ్రీ కృష్ణుడు అర్జునునికి ఉపదేశించిన దివ్య ము! భగవద్గీతనంతనూ బోధించిన తరువాత శ్రీ కృష్ణుడు ని "యోగివికా అర్జునా!' అని ఆదేశించాడు అనగా భక్తి జ్ఞాన మార్గములైనా, మరి ఏ మార్గమైనా మానవుని చరమ ము యోగమే! ఈ గ్రంథము మానవుని యోగిగా మార్చ టలో సందేహము లేదు.

అందుకే మనకు అవతారపురుషులుగా, మహాత్ములుగా
రుషులుగా, యోగులుగా కనిపిస్తున్నవారందరూ యోగమును
నిష్కామ కర్మ యోగముగా, 'విశ్వయోగము"గా, క్రియా
ముగా సాధనచేసి రూపుదిద్దుకున్నవారే! అనగా మహాత్ములుగా
చెందినవారే! వారిలో యోగు లున్నారు. యోగీశ్వరు
రు. యోగేశ్వరు లున్నారు. యోగేశ్వరేశ్వరు లున్నారు.
శ్వరుడు అంటే యోగులలో ఈశ్వరుడు. యోగేశ్వరు డంటే
మునకే ఈశ్వరుడు. యోగేశ్వరేశ్వరు డంటే పరమాత్మయే!
చిరంజీవి మట్టుపల్లి శివసుబ్బరాయ గుప్తకు యోగమన్నకడు
యోగమన్న ప్రాణము. అతనికి ప్రాణముకన్నమిన్నయోగమే.
నే దానిని గురించి తపించాడు. తాపత్రయ పడ్డాడు. పరి
చాడు. పరుగులు తీసాడు. విశ్వయోగివద్దకు యోగమునకై
వచ్చి, అకాంక్షతో ఎంతోకాలం వేచిఉన్నాడు. చివరకు
ఫలించింది. సర్వవ్యాపకుడైన విశ్వాత్మకరుణాకటాక్షమున
మును అభ్యసించగలిగాడు. విజయము సాధించాడు. చక్క,
నకలేని నోరు మిక్కిలిచక్కగా పలుకుటయే గాక, ఉపన్యాస
ఈయగల సమర్థత పొందినది. కొన్ని సంవత్సరములుగా
పును పట్టుకొనలేని చేయి, ఒక అక్షరమునుకూడా రాయలేని
350 పేజీల వ్రాతప్రతిని యోగగ్రంథముగా మలచి, నమాజ
ప అందియ్యగలిగింది. ఈనాడు రెండవభాగముకూడా వెలువ
భవిష్యత్తులో ఇంకనూ తొమ్మిది భాగములు రానున్నవి.
ంతా విశ్వాత్మ కృప. విశ్వయోగ ఫలితము. అందుకనే తాను
నలాభమును అర్హతకలవారందరూపొందవలననెడిఅకాంక్షతో
యోగ రహస్యములను సమాజ శ్రేయస్సుకై, ఆరోగ్యవంత
శక్తివంతమైన మానవ శరీర నిర్మాణమునకై సమాజమునకు
రివాడు.

విశ్వయోగ ప్రథమభాగమునకు "నీలోకి నీపయనం" అని పేరు
ప విశ్వయోగ మంటే అసలు నీలోకినీపయనమే! ఆతరువాత
ంసిందినీలోకినీఅవలోకనంకాబట్టివిశ్వయోగమురెండవభాగమై
అవలోకనం వెలువడింది. తనయోగసాధనాకాలంలోపొందిన
సారాన్ని ఈగ్రంథంగామలచి చిరంజీవిశివసుబ్బరాయగుప్త
కి ఈనాడు అందిస్తున్నాడు. ఇట్లా ప్రతిసంవత్సరము యోగ
లో తానుపొందిన అనుభూతులను ఒక గ్రంథంగా, మొత్తం
గాలుగా 11సంవత్సరాలలో విశ్వయోగమును వెలువరించ
నను శివసుబ్బరాయగుప్త ఆశయము నెరవేరగలందులకు
ష్ప లిస్తున్నాను

ఈగ్రంథరచనతో చిరంజీవి మట్టుపల్లి శివ సుబ్బరాయ గుప్త
రితార్థమైనది. పునీతమైనది. వానిజననీజనకులు ధన్యులైనారు.
బము దైవ కటాక్షమునకు పాత్రమైనది. యావత్తు వంశము
గంగానదియైనది. ఈవిశ్వయొగము రెండవభాగమైననీలోకినీ
కనమును తనపితరులైన మట్టుపల్లి జగన్నాథం గారికి
ముచేసి, పితృఋణమును, ఋషిఋణమును, దైవఋణమును
కొని ఋణవిముక్తుడై గురువు అనుగ్రహానికి, దైవానుగ్రహా
త్రుడై చిరంజీవియైనాడు మట్టుపల్లి శివ సుబ్బరాయగుప్త.

వారు విశ్వయోగి విశ్వంజీ
-94 విశ్వమందిరం
ష్ణజన్మాష్టమి గుంటూరు

విశ్వయోగాభినందనలు

G.V.S ప్రసాదరావు
యోగ సమాచార కేంద్రము
కొవ్వలి - 524442
ప: గో: జిల్లా (A.P)

ఒక సాధకుడు తన సాధనను గూర్చి గ్రంథము వ్రాయుట
ఆ శాస్త్రానికి న్యాయము చేకూరుతుంది. మట్టుపల్లి శివ
ాయ గుప్తగారు కుండలినీ సాధనచేస్తూ, ఆ కుండలినీశక్తిని
, బ్రహ్మ విద్యనుగురించి వివరముగా గ్రంథమును రాసారు.
ండలినీ యోగశాస్త్రానికి ఎంతో న్యాయము చేకూర్చినది.
తే గ్రంథము వ్రాయుట చాలా అరుదు. ఇటువంటి వారిలో
క తత్త్వవేత్త, రచయిత అయినటువంటి జిడ్డు కృష్ణమూర్తి
పేర్కొనవచ్చు. ప్రస్తుతము కుండలినీ శాస్త్రానికి అధారటీ
పుస్తకము The Serpent Power ను రచించిన Sir
Wood Rofee సాధకుడు కాకపోవుట వలననే దీనిలోని
ములు వరుస క్రమములో లేక పోయినవి. అందువలన ఈ
ు అందరికి అర్థమగుటలేదు గుప్తగారు విశ్వయోగము-2
నీఅవలోకనం) అను ఈగ్రంథమునందు ఈలోపంలేకుండా
ం.

కుండలినీ మహావిద్య దక్షిణభారతదేశమునందుగల ద్రవిడ
ాయములో నుండి ఉద్భవించినది. తరువాత బెంగాలు,

కాశ్మీరులకు వ్యాప్తి చెందినది. ఇట్టి మహత్తర సనాతన
హ్మావిద్యనుగురించి సంపూర్ణముగా చెప్పగలిగిన వ్యక్తులు
రుదు. వీరిలో స్వామిరామా, స్వామిసత్యానంద సరస్వతి,
నానంద, స్వామినిరంజనానందసరస్వతి మొదలగు
చెప్పుకొనవచ్చు. కానీ వీరు అందరికి అందుబాటులో
. అటువంటి అలభ్యమైన, గుహ్యాతి గుహ్యమైన ఈ ఆత్మ
ఈరచయిత అందరికి అందుబాటులోకి వచ్చునట్లు చేయు
ు. అన్ని దానములకన్నా జ్ఞాన దానము చాలాగొప్పది.
క కుండలినీ బ్రహ్మ విద్యను దానము చేయుచున్న ధన్య

యోగమనగా మానసిక శారీరక సాంఘిక శక్తులను ఏకోన్ము
చేసి, ఆనందమయ జీవితమును పొందువిధాన మని అర్థము.
నీ అనగా మన శరీరంలోని ప్రతి పరమాణువులోనూ
ంవలె చుట్టుకొని నిక్షిప్తమై ఉన్న "ధ్రువాకర్షణశక్తి" అని

నిత్య జీవితంలో ఒడిదుడుకులకు మామూలు మనిషి అలసి
othalamus అలసి) Autonomous Nervous sys-
సమతుల్యత చెడి, అనారోగ్య వంతుడవుతాడు. యోగ
డు తన సాధన వలన Autonomous nervous sys-
పైన కొంత కంట్రోలును సాధించి జీవిత మందలి ఒడిదుడు
తట్టుకునే శక్తిని పొందుతాడు. ఇదియే మామూలు వ్యక్తి
ని యోగ సాధకునకు గలభేదము. స్వామిరామ **B.P 200**

Pulse beat 300 వరకు తన శరీరములో చూపించారు.
ా కూడా వారి ఆరోగ్యములో ఏమార్పు రాలేదు. ఇది
డాక్టర్ల సమక్షంలో చేసి చూపించారు.

మన శరీరంలో ముఖ్యమైన గ్రంథులను (ముడులను)
ంటిని యోగులు వివరించారు.

1. బ్రహ్మగ్రంథి : ఈ ముడి మూలాధార స్వాధిష్ఠాన
వెంత ఉంటుంది.

2. విష్ణుగ్రంథి : ఈ ముడి మణిపుర అనాహతముల
ఉంటుంది.

3 శివ (రుద్ర) గ్రంథి : ఈ ముడి విశుద్ధి ఆజ్ఞల
ఉంటుంది. విశుద్ధి చక్రమునకు వెనుక వెన్నుపూసలో దీని
ఉంటుంది.

ఇంద్రియముల ద్వారా సేకరింపబడు విషయములను మెద
ముద్రించుట బ్రహ్మగ్రంథిపని. శరీర ఆరోగ్యము, శరీర
ంన చూచుటయే విష్ణుగ్రంథిపని. మనిషికి కావలసిన
(పరిణామాన్ని) సంపాదించటయే శివగ్రంథి పని.

రచయిత పుట్టుకతో మణిపుర చక్రము (విష్ణుగ్రంథి)నకు
వారు. "సంఘం శరణం గచ్ఛామి" అనెడి ధర్మాన్ని పరి
ఉన్నారు. ఎంతయో వ్యయ ప్రయాసలకు ఓర్చి, ప్రజ
ాగసేవ చేయుచున్నారు. పంచభూతమయమైన ఈ
ో, ఆత్మఅగ్నిరూపంలో, మణిపూర చక్రములో ఉంటుంది.
దడులో బుద్ధిగా మారుతుంది ఈ బుద్ధిని వినియోగించు

తి వ్యక్తి తనలోని ఎరుకను పెంచుకోవలయుననెడి విష
ఈ రచయిత చాలాధైర్యముగా చెబుతున్నాడు. డా॥ జె.సి.
కరావు (1895-1986) గారి గురువుగారు 100 సం॥ల
ాతు విద్యను వ్యాప్తిలోకి తెచ్చారు. వారు హటాత్తుగా
ాయుట వలన ఆ ప్రాజెక్టు అంతటితో ఆగిపోయింది. ఒక
ుక్క చెడిన ధాతువుపై యోగ సాధకుడు ధ్యానముచేసి
వుబాగుచేయుటయే "ధాతువిద్య" అనబడుతుంది. అదియే
ే బ్రహ్మ విద్య. చాలాకాలము క్రితము చార్మినార్‌కు
వేయుచున్న వ్యక్తులు ప్రమాదవశమున జారి క్రింది
ు. వారి నుండి విపరీతంగా రక్తస్రావము జరుగుచున్నది.
్య విధానము వలన రక్తము కారుట ఆగలేదు. అప్పుడు
కరావుగారి గురువుగారు వారిశిష్యులు గాయపడిన వ్యక్తుల
ంపుపైన (అనాహత చక్రము) ధ్యాన మొనరించి, రక్తము
ఆపి వారి ప్రాణములను కాపాడినారు. ఈ విద్య సైన్సు
ందలేదు. ఇది చరిత్ర పుటలలో ఒక మణిపూసవలె నిలచి
ి. చరిత్రలో కలసి పోయింది. సైన్సుకు సహితం
ఈ ధాతు విద్యను రచయిత "ప్రాణ సంచాలన అమృత
ును పేర ఈ గ్రంథములో సామాన్యులకు కూడా అర్థ
రీతిలో రచించారు. ఒకయోగి దూరముగాయున్న వ్యక్తిపై
స్మరించుకొంటూ ధ్యానించి, అవ్యక్తి యొక్క
ు స్పందనను మార్చటాన్ని ప్రొఫెసర్ హిరోషి
ామా (జపాన్ శాస్త్రజ్ఞుడు) నిరూపించాడు.

ఈ విద్యలో నేను గత 5 సంవత్సరములుగా మంచి ఫలిత
సాధించాను. అందువలన ఈ యోగము మానవాళికి
కరము. దాని సాధనను వివరంగా అర్థము అయ్యే రీతిలో
రు గ్రంథస్థం చేసారు.

రచయిత తల్లిదండ్రులు దూరదృష్టి కలవారు. కనుకనే వారు
ంకల్పంతో తమ కుమారుడు జ్ఞాన యోగి కావలయునని, వాని
ు పరులకు శుభములు కలుగజేయ వలెనని, సంకల్పించి
మారుని నామధేయ మందు 'శివ' (రుద్ర గ్రంథి) అనెడి
మయ శబ్దాన్ని చేర్చారు కుండలినీమహావిద్యను గ్రంథస్థము
పాఠకులకు కళ్యాణ మొనరించుట వలన రచయిత సార్థక
యుడు అయినాడు. శివసుబ్బారాయగుప్తగారు మూడు గ్రంథు
ాడ దీసుకోటానికి సాధన చేస్తున్న వ్యక్తి. ఈ మూడు
లందు సమతుల్యత సాధించిన వ్యక్తి యోగ సాధన రుద్ర
యోగ గ్రంథముల రచన – బ్రహ్మగ్రంథి, యోగమును
కీ అందిచటం — విష్ణుగ్రంథి. ఈయన షట్చక్రములను
ిన రాజయోగి.

ఈగ్రంథము సాధకులందరకు, ముందు తరములవారికి, ఒక
ాక వలె మార్గ దర్శకంగా ఉపయోగ పడుతుంది. రచయిత
ంనీ సాధన సఫలము కావలెయునని మనసా వాచా కర్మణ
ిసుచున్నాను.

ఇట్లు
యోగాభిలాషి

డా॥ G.S.V. Prasad Rao
కుండలినీయోగి యోగా అయుర్వేద,
డోర్ : నెం. 228-1-21/1
Powerpet, Grand trunk Road,
ELURU-534002.

విశ్వయోగానుశీలనం

"సరససాహితీ చరణచారణ చక్రవర్తి"
జి.వి.యల్.యన్. విద్యాసాగరశర్మ, M A
(రిటైర్డ్ ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్)

ంశ్వయోగానికి రెండవ భాగంగా శ్రీమట్టుపల్లి శివసుబ్బరాయ ంలువరించిన "నీలోకి నీ అవలోకనం" అనే ఈ గ్రంథం ుమైన ఒక అమూల్య గ్రంథం. మొదటి భాగమైన "నీ లోకి నం"లో "విశ్వయోగాన్ని"-అంటే సహజ నిష్కామ కర్మ ్న్ని ఎట్లా మనం అభ్యసించి, ఆత్మ సాక్షాత్కారాన్ని పొంది, న్మను సార్థకం చేసుకోవాలో! వివరించి, ఇప్పుడీ గ్రంథంలో ండు సంవత్సరాల యోగసాధనలో పొందిన అనుభూతులను చి, మనలోకి మన పయనాన్నీ, ఆ తర్వాత మనలోకి మనం నే అవలోకనాన్నీ, ఆయన సులభతరం చేశాడు. ఇది నీయమైన విషయం.

షుదా యదా హి ధర్మస్య గ్లాని ర్భవతి భారత
భ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహం"

అని శ్రీకృష్ణుడు భగవద్గీతలో చెప్పిన విషయం మనకందరికీ ందే! అయితే అందులో మనకు తెలియని ఒక రహస్యం 'ధర్మ'మంటే ఇక్కడ "స్వధర్మ"మనిఅర్థం. మాతృగర్భంలో ప్పుడే శిశువు బయటి వాయువుతో నిమిత్తం లేకుండానే, తనలో వాయువుతోనే శ్వాసిస్తూ ఉంటుంది. భూమి మీద పడటం ఉచ్ఛ్వాస నిశ్వాసలు తీసుకోవటం మొదలుపెడుతుంది.

း వచ్చింది శ్వాస. ఇది ప్రాణికి స్వధర్మం. ఈ శ్వాసను ద్వారా స్వాధీనం చేసుకోవటాన్నే "సహజయోగ" మంటారు. ుతో ఆగక ప్రాణాయామం ద్వారా స్థిరం చేసుకున్న మన విశ్వమనస్సుతో అనుసంధానం చేసుకోవటమే మానవుని గా చెప్పబడింది. ఇదే సహజ నిష్కామ కర్మయోగం. యోగ"మంటే ఇదే!

మొట్టమొదట ఈ యోగాన్ని భూమి మీదకు తెచ్చినవాడు ్యరేశ్వరుడైన శ్రీదత్తాత్రేయుడు. ఆయన ఈ యోగాన్ని ర్త్యార్జునుడు మొదలైన వాళ్ళకు బోధించాడు. కాలప్రభావం ది మరుగునపడితే, ఆయన ద్వాపరంలో శ్రీకృష్ణుడుగా అవ ఆయోగాన్ని కొంచెం సులభతరంచేసి అర్జునుడికిచెప్పాడు. గంలో మహావతార్ బాబాజీగా లాహిరీ మహాశయులకు యోగ"మనే పేరుతో మరోరీతిగా ఆయోగాన్నే బోధించాడు. శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీరూపంతో అవతరించి, శ్రీశివ. ్వారా విశ్వయోగాన్ని ఈ విధంగా వెల్లడిస్తున్నాడు, ి స్వధర్మమైన సహజ నిష్కామ కర్మయోగానికి (విశ్వ ికి)గ్లాని సంభవించినప్పుడు ఆయా కాలాల్లో, ఆయా గురు తో దత్తప్రభువు అవతరిస్తూ, జ్ఞానబోధగావిస్తూ, యోగ ఉద్ధరిస్తూనే ఉంటాడన్న విషయం మనకు ఇట్లా 'తుంది.

యోగమనంగానే అదేదో మనం చెయ్యలేని కష్టతర విషయ గా లోకం భావించటం జరుగుతున్నది. కష్టం ఉంటే

హ కష్టం ఉండదు. ఈ నాడు అతిసులభంగా ప్రతి ఒక్కరూ
క, శారీరక ఆరోగ్యంతో జీవితానందాన్ని చూరగొనటానికి
ఈ విశ్వయోగం వెలువడింది. ఈ యోగాన్ని గనుక
ంచటంమొదలుపెడితే మనశరీరారోగ్యం పెంపొందుతుంది.
స్స వృద్ధి అవుతుంది. మనస్సు నిత్యం ఉత్సాహంతో
ు వేస్తూ ఉంటుంది. శరీరం వజ్రతుల్య మౌతుంది. ప్రతి
హృదయం 'ప్రశాంత నిలయం' అవుతుంది. ఈ విశ్వ
న్ని అభ్యసించే వాడు తన్నుతాను ఉద్ధరించుకోవటమే
గా, భీష్ముని లాగా ఇచ్ఛామరణాన్ని గూడా సాధిస్తాడు. ఆ
సాక్షాత్తు దత్తాత్రేయుడిగా మారిపోతాడు. మరో రహస్య
ంటే-రాబోయే పది సంవత్సరాలకాలంలో, జగత్తుకు సంభ
ున్న విపత్కరపరిస్థితులనుండి తన్నుతాను సంరక్షించుకొనే
ఈ విశ్వయోగం మనకు కల్పిస్తుంది.

ఈ విశ్వయోగం అభ్యసిస్తే ఎటువంటి సత్ఫలితాలు కలుగు
ప్పటానికి ఈ శివగుప్తే మనకు ఒక నిదర్శనం. 1986వ
ఎరంలో శ్రీశివగుప్తకు స్కూటర్ ప్రమాదంలో కుడిచెయ్యి
యింది. డాక్టర్లు ఆపరేషన్ చేసి ఆయన ప్రాణాలను కాపాడ
ఎంతగానో శ్రమించారు. చివరకు లాభంలేదని ఆశవదలు
ు. అంతా ఆయన ప్రాణం పోయిందని గొల్లుమన్నారు.
యంలో శ్రీ కృష్ణ పరమాత్మ అష్టభుజ యుక్తుడై ఆయనకు
్కరించి పునరుజ్జీవితుణ్ణి చేశాడు. ఆ తర్వాత ఆయన
భగవానుడి ఆదేశానుసారం, ఆయన దత్తంచేసిన శక్తితో

వైవర్త మహాపురాణాన్ని ఆరు ఖండాలుగా, సమగ్రంగా, కంగా తెలుగులోకి అనువాదం చేశాడు. ఇంకా చాలా లు వ్రాసాడు కానీ మళ్ళీ మాయలోపడి, మానవ దౌర్బ కి లోనైయాడు. అహంకార, మమకారాల చేతుల్లో చిక్కి, నాకు తెలుసునన్నే గర్వంతో విర్రవిగుతూ, ఆహార విహారా ట్ల ఉదాసీనుడై తన ఆరోగ్యాన్ని చేతులారా పాడుచేసు డు. తత్ఫలితంగా 1984లో ఆయనకు పక్షవాతం ంది. 1992 దాకా అంటే దాదాపు ఏడేండ్లు-చాలా బాధ . అబాధే తపస్సుగా మారింది. తప్పు తెలిసి వచ్చింది. దయమైంది, శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వజీ దర్శన లాభం . ఆసమర్థ సద్గురువు అనుగ్రహంవల్ల విశ్వయోగం చే ది. ఆ క్షణం నుంచి ఆయన ప్రాణాయామాన్ని తీవ్రంగా న చెయ్యటం మొదలుపెట్టాడు. ప్రాణసాధనతప్ప మరోధ్యాస నకు లేకపోయింది. ఆ ప్రాణేశ్వరుడే గురువై సహజని ష్కామ యోగం ఎట్లా చెయ్యాలో ఆయనకు బోధపరిచాడు. అట్లా న విశ్వయోగ సాధన సాగింది. పనికి రాదనుకొన్న కుడి పటుత్వం వచ్చింది. రాయటానికి స్వాధీనమైంది. నంగి లు స్ఫుటమైనాయి. బట్టతలలో వెంట్రుకలు మొలిచాయి. సంవత్సరాల వయస్సు వెనుకబడినట్లు మొగంలో ఒకవినూత్న పస్ఫుటమైంది. ఈనా డాయనను మాట్లాడమంటే సభల్లో ప గంటల సేపు నిరాఘాటంగా మాట్లాడగలడు. ఇదంతా యోగ సాధన ఫలితమనే మనం చెప్పాలి. తాను పొందిన లితాలు లోకంలోని మానవులంతాపొంది, పరిపూర్ణమైన ఐహి

ృక సౌఖ్యాలను పొందాలన్న ఆరాటంతో-ఈవిశ్వ
ష-ఇంతవరకు ఎక్కడా ఎవ్వరూ వెలువరించటానికి సాహ
రహస్యాతి రహస్యాల నెన్నింటినో బట్టబయలుచేసి, ఈ
రూపంగా సమాజానికి అందిస్తున్నాడు. ఇంతకంటే విశ్వ
ాయకం మరేముంది ?

శ్రీ శివగుప్త ప్రణీతమైన విశ్వయోగం ప్రథమభాగం"నీలోకి
వం"లో 1) దేహమే దేవాలయం-హృదయమే దైవపీఠం
ని పరమధర్మం 3) ఆరోగ్యమే మహాభాగ్యం 4) పంచ
ంజ్ఞాలు 5) అష్టాంగ యోగం 6) సగుణోపాసనలో
ర్థం 7) నీలోకి నీ పయనానికి 108 సోపానాలు
నిత్యసాధన 9) స్వర విజ్ఞానం 10) ధ్యానం 11)
ష్కామ కర్మయోగం అనేపదకొండు అధ్యాయా లున్నాయి.
ోని ఏడవ అధ్యాయం ప్రతి ఒక్కరూ తప్పక చదవవలసిన
యం. ఆ అధ్యాయంలో చెప్పిన 108 సోపానాలను అర్థం
వి, ఆచరణలో గనక మనం పెడితే, మనజీవితం నందనవన
ంది. తరచుగా మనకు కలిగే శారీరక బాధలను నివారించు
ానికి శ్రీశివగుప్త కొన్ని చిట్కాలు అందులో చెప్పాడు.
న్కు వెళ్ళేటప్పుడు కుడిముక్కు రంధ్రాన్ని బొటనవేలితో
స్తే (చంద్రనాడి చలించేటట్లుచేస్తే) సుఖవిరేచనమౌతుంది.
గసమయంలో పురుషుడు కుడి ముక్కుతోనూ (సూర్యనాడి
) స్త్రీ ఎడమముక్కుతోనూ (చంద్రనాడితోనూ) శ్వాసిస్తూ
ిలి" ఈ మొదలైన ఎన్నో విశేషాలతోబాటు నాడీస్థానాలూ,
లూ మొదలైన వాటిని గురించి కూడా ఆ గ్రంథంలో
ంచబడ్డాయి.

ఇక రెండవ భాగంగా వెలువడిన "నీలోకి నీ అవలోకనం"
ః గ్రంథంలో శ్రీశివగుప్త తన రెండు సంవత్సరాల యోగ
నో తాను పొందిన అనుభవాలను వెల్లడించటంతోబాటు,
భాగాన్ని మనం మరింతగా అర్థం జేసుకోవటానికి వీలుగా,
దానికి వ్యాఖ్యానంగా ఈ గ్రంథం వ్రాయడం జరిగింది.
ాగాన్ని చదివేటప్పుడు పాఠకుడు ప్రథమభాగాన్ని ముందుగా
ఉంటేనే తప్ప, (తన దగ్గర ఉంచుకొంటేనే తప్ప) ఈ
సమగ్రంగా బోధపడదు.

ఈద్వితీయ భాగంలో సకల వ్యాధులనూ నివారించగల
నీ బ్రహ్మవిద్యాసాధన వివరించబడింది మొదటి భాగంలో
ఎన్నో వినూత్న రహస్య విషయాలు ఇందులో ఉన్నవి.
డవ భాగంలో "అమృతయోగం, "విశ్వయోగ ధ్యానం" అనే
అధ్యాయాలు చాలా అమూల్యమైనవి. ప్రతి ఒక్కరూ
చదివి అర్థం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

"అమృత యోగం" అనేది ఒక అత్యద్భుతమైన ప్రాణ సంచా
య ఈ యోగం చేయటం చాలాసులువు. పూర్వం ఈ
యన్ని ఎవరికీ చెప్పేవాళ్ళు కాదు. ఎంతో శ్రమ కోర్చి,
సంవత్సరాలు గురు శుశ్రూష చేసి, ఎప్పుడో గురువు అను
లభించినప్పుడు మాత్రమే ఈ మహాయోగం వాళ్ళకు లభిం
అటువంటి గుప్తాతి గుప్తమైన ఈయోగాన్ని శ్రీశివగుప్త
గ్యజార్థం వెల్లడించి మహోపకారం చేశాడు. ఈయోగాన్ని
అభ్యసించి అనేక వ్యాధుల్ని నయంచేసుకోవచ్చు. ఇది
కూ, ప్రాణానికీ, దేహానికీ సంబంధించిన సాధన. అధునిక
త్తలూ, డాక్టర్లూ ఇప్పుడీ సాధనను రోగులచేత చేయించి

ు నివారిస్తున్నారు. అమెరికాలో రోగులమీద ఈ క్రియ
ు ప్రయోగింపబడుతున్నది. ఈయోగాన్ని మనమెట్లా సాధిం
శ్రీశివగుప్త అందరికీ అర్థమయ్యేటట్లు, రెండు యోగపద్ధతుల
సమగ్రంగా వివరించటం జరిగింది. ఈ యోగంలో
్యమైన "కపాలభాతి" మనమస్తిష్కాన్ని శుభ్రపరచి, తేజస్సు
, యౌవనాన్ని ప్రసాదించేక్రియ కూడా వివరించబడింది.

ఆ తర్వాత ఈ గ్రంథంలో పేర్కొనవలసింది "అంతర్మౌన
్యవం". ఈ విజ్ఞానం అత్యద్భుతమైంది శబ్దంలో ఉన్న
్గాన్ని మకుంకనక అనుభవంలోకి తెచ్చుకున్నట్లైతే శబ్దంయొక్క
ర్థతత్వం మనకు బోధ పడుతుంది. శబ్దమంటే 'ఓం' కారం.
ంలో, "అ, ఉ, మ" లున్నవి. 'అ' అంటే,
ావస్థ. "ఉ" అంటేస్వప్నావస్థ. "మ" అంటే సుషుప్త్యావస్థ'
ర్వాత అంతా నిశ్శబ్దమే! దాన్నే "తురీయావస్థ"
రు. ఆ అవస్థను మనం చేరుకోవాలంటే "అంతర్మౌనమే'
శరణ్యం. ఈ తుర్యయావస్థలో మనం పరమాత్మకు దగ్గరగా
ం. అది ఎరుకతో కూడిన ఒక గాఢనిద్ర లాంటి అవస్థ.
వస్థలో మనకు ఆత్మదర్శనం కల్గుతుంది. ఈ యోగ సాధన
అనంతమైన ప్రకృతి తత్వం మనకు భోధ పడుతుంది.

ఈ అమృత యోగమే అసలైన విశ్వయోగం. శ్రీకృష్ణుడు
ట ఈ సహజ నిష్కామ కర్మయోగాన్ని సూర్యుడికి చెప్పాడు
ర్యుడు మనువుకూ, మనువు ఇక్ష్వాకుడికీ, క్రమంగాబోధించినట్లు
గీతలో చెప్పబడింది. "ఆదిత్యో హవై ప్రాణాః" అని ఇక్కడ
్యుడంటే ప్రాణమని అర్థం. ఈ ప్రాణం ఇడ (చంద్ర),
ళ (సూర్య), నాడుల్లో ప్రవహిస్తూ ఉంటుంది. అందుకనే

ష్టుడు పింగళనాడిలో ఉన్న వాయురూపుడైన సూర్యుడికి
ించాడు. "సూర్యుడు మనువుకు నేర్పా' డంటే మనస్సుకు
డని అర్థం. ప్రాణం చంచలమైన తర్వాత మనస్సే ఉపాధి
ంది. 'ఇక్ష్వాకుడు' అంటే ముక్కులో ఉండే బహిర్వాయువు.
వు ఇక్ష్వాకుడికి నేర్పా"డంటే మనలోగుండా బయటకు
మన చంచల ప్రాణాలను అంతర్ముఖం చేసుకొని, యోగ
ద్వారా కుండలినీ శక్తిని మేల్కొల్పి, మనస్సును సహస్రా
ని పరమాత్మ చెంతకు తీసుకువెళ్ళి, కుండలినీ శక్తిని అయ
మర్పించి, చంచలప్రాణాన్ని స్థిరం చేసుకోవటం ఈ
యోగ విధానం ఈ గ్రంథంలో విపులంగా వర్ణించటం జరి
''దేహత్రయ విజ్ఞానం"లో చాలావరకు శ్రీశివగుప్త భగవత్
రాచార్యులవారి అభిప్రాయాలను అనుసరించి చెప్పినప్పటికీ
-స్వానుభవాలనుకూడా వివరించటం జరిగింది.

ఈ గ్రంథంలో యోగపరంగా శ్రీశివగుప్త ఇచ్చిన వివరణలు
సమంజసంగా ఉన్నాయి. ఉదాహరణకు కర్మ, భక్తి, జ్ఞాన
లను గురించి చెబుతూ, "సహజ నిష్కామ కర్మయోగాన్ని
రించటమే కర్మయోగం, సాధన ఎడల ప్రీతి కలిగి ఉండటమే
యోగం. సాధన ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రత్యక్షంగా
సుకోవటమే జ్ఞానయోగం. ఈ మూడు యోగాలను పొంది,
న చేస్తూ, అభిమానాన్ని (సర్వధర్మాల్ని) వదలి ఆ పరమాత్మ
ణువేడాలి. విశ్వాత్మతో తన ఆత్మను అనుసంధానం కావించు
లి ఇదియే విశ్వయోగం!" అని వ్యాఖ్యానించాడు. ఇది
ాలా సత్యం. శ్రీశివగుప్త యోగానికి సంబంధించిన విష
ను అధునిక శాస్త్రీయ విజ్ఞానంతో సమన్వయిస్తూ చెప్పేపద్ధతి
ణీయంగా ఉంది. ప్రస్తుత పరిస్థితులలో ఇట్లా చెబితేనేగాని

ుగొప్పదనాన్ని అర్థంచేసుకోదు. ఈకిటుకు బాగా తెలిసిన
వటంచేత శ్రీశివగుప్త శ్రీగాయత్రీ మహామంత్రాన్ని నేటి
పద్ధతికి అనుగుణంగా వ్యాఖ్యానించి, దాని గొప్పదనాన్ని
చాడు. "విశ్వమంతా అణు (విష్ణు)మయం. లైఫ్ ట్రాన్స్
క, లేక నిశ్చల ప్రాణం)ను ప్రకృతి అవరించి ఉంది
ఆత్మ+ప్రకృతి) ఆధారం చేసుకొని చంచలప్రాణం (ఎల
అంటే జీవచైతన్యం పరిభ్రమిస్తున్నది. దీనిని అనుసరించి
ాన్స్, ప్రొటాన్స్ పరిభ్రమిస్తూ ఉంటాయి. అంటే ఆత్మ+
చుట్టూ చంచల ప్రాణం (ఎలక్ట్రాన్)పరిభ్రమిస్తూఉన్నది.
న్స్ నుండి న్యూట్రాన్స్ (బుద్ధి) ప్రొటాన్స్ (మనస్సు),
ంచి నిశ్చలప్రాణంచుట్టూ పరిభ్రమిస్తూ ఉంటాయి. ఆత్మ+
తనచుట్టూ తాను తిరుగుతూ ఉంటుంది. దీనిచుట్టూ
జీవచైతన్యశక్తి పరిభ్రమిస్తూ ఉంటుంది. అందువల్ల
పుడుతుంది. పర్యవసానంగా ప్రొటాన్స్, న్యూట్రాన్స్,
న్స్ అనేవి లైఫ్‌ట్రాన్స్ (ఆత్మ)కు ఆశ్రితమై దానిచుట్టూ
తుంటాయి. (విశ్వ నిర్మాణ రహస్యం—57వ పేజీ")
ఇక ఈయన చెప్పిన ఆధునిక గాయత్రీ మంత్రమైతే (175
!) మన గాయత్రీ మహామంత్రానికి ఆధునిక శాస్త్రీయ విజ్ఞా
ంగా చేసిన మహావ్యాఖ్యానమే! 'సెరిబ్రల్ కార్టెక్స్' (మాడు
) క్రింద 'న్యూరాన్స్' (విష్ణు పార్శదులు) ఉంటవి. ఇవి
ర్మకూ. భక్తికీ, జ్ఞానానికీ దోహదం చేస్తాయి. మన ఆయు
గా, వయస్సునూ ఇవి నియంత్రణం చేస్తాయి. మన వయస్సు
పతున్న కొద్దీ వీటిలో కొన్ని శక్తిని కోల్పోతాయి. ధ్యానం
ం వీటిని మళ్ళీమనంశక్తివంతం చేసుకోవాలి. అట్లా చేసుకోవ
ఆధునికగాయత్రీమంత్రానుష్టానం. ఈఖ్యానపద్ధతిలో విశ్వ

ో వివరించబడింది. ఆ అధ్యాయంలో యోగసాధకుడు
్రము, మేరుదండము, హృదయం అనే వాటిని ఆశ్రయించి
మనస్సును పయనింపజేయాలో శ్రీశివగుప్త స్వానుభవ
ంగా వివరించాడు. ఆ విషయాన్ని మనం క్షుణ్ణంగా అర్థం
ి, అలాధ్యానాన్ని సాధన చేస్తే, న్యూరాన్స్ శక్తివంతమై,
ుహా శక్తికేంద్రంగా మారిపోతాము.

ఆరోగ్యమన్నది. ఒక్క శరీరానికి మాత్రమే సంబంధించి
దు. అది మనస్సునకు కూడా సంబంధించింది. శారీరక
; ఆరోగ్యమే నిజమైన, పరిపూర్ణమైన, శాశ్వతమైన ఆరో
దాన్ని సాధించాలంటే మనం యోగాన్ని ఆశ్రయించక
, యోగం అనేక విధాలుగా ఉన్నది. వానిలో శ్రీశివ
ద్వారా వెల్లడించబడిన ఈవిశ్వయోగం విలక్షణమైనది,
సాధ్యమైనది. అన్ని యోగములసారం ఇందులో ఉన్నది.
11 గ్రంథాలుగా ఈ విశ్వయోగాన్ని వెలువరించాలని
ప్త సంకల్పము. 11 భాగాలుగా విశ్వయోగాన్ని గ్రంథ
గా వెలువరించాలనుకోవటమే కాక, ప్రతి గ్రంథాన్ని మరల
డు అధ్యాయాలుగాశ్రీశివగుప్త విభజించడం చూస్తే ఆయన
ప్ర వేతృత్వం ఎంత విశిష్టమైందో మనకు అర్థమౌతుంది.
మన మనస్సు చంచలమైంది. ఎందుకంటే మనప్రాణం
మైంది కాబట్టి. మనం మన ప్రాణాన్ని స్థిరంచేసుకోగలిగితే
కూడా స్థిరమౌతుంది. మనస్సుకంటే ప్రాణం స్థూలమైంది.
ప్రాణాన్ని కాసేపు మనం ఆపి ఉంచగలం. కానీ మన
సు అట్లా ఆపి ఉంచలేము. ప్రాణాన్ని స్థిరం చెయ్యడానికి
పాయం ప్రాణాయామం ఈప్రాణాయామం అనేక రకాలుగా
సుషుమ్నలో జరిగే ప్రాణాయామం ఉత్తమమైనదిగా

ాదులు చెబుతారు. ఈ ప్రాణం మన దేహంలో ముఖ్య
ాయు రూపంలో సంచరిస్తూ ఉంటుంది. మనశరీరంలో
ఇది ఉంది. ఈ పంచప్రాణాలు మహాప్రాణమైన ఆత్మ
వి ఉత్పన్నమైనవి. విశ్వధ్యానం ద్వారా ఈ ప్రాణాలను
సుకోవటమేఅనగాఏకీకృతం చేసుకోవటమే, అనగా ఆత్మలో
మే "విశ్వయోగం" అనబడుతుంది. విశ్వయోగంలో ఈ
డు ప్రాణాల ప్రాధాన్యం గమనించటంచేతనో జ్ఞాన స్వ
న విశ్వనాథుని ఏకాదశ (రుద్ర) రూపాల విశిష్టతనుగమ
ం చేతనో, శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ అవతరించిన రోజు
కావటం వల్ల నో, మరి యే కారణాలచేతనో శ్రీశివగుప్త
కొండు సంఖ్యను గ్రహించి, తన విశ్వయోగ గ్రంథానికి
ధానంచేశాడు. ఈ గ్రంథాన్ని వ్రాసినది పైకి శ్రీశివగుప్తగా
న్నా వాస్తవానికి "శ్రీశ్రీశ్రీవిశ్వయోగి విశ్వంజీ సద్గురుమహ
నని మనకు బోధపడుతుంది.

విశ్వయోగం ప్రథమ భాగాన్ని చూచి శ్రీశ్రీశ్రీ విశ్వయోగి
జీ మహరాజ్ "ఇది నా చరిత్ర! అసలైన విశ్వగురు చరిత్ర
అని శ్రీశివగుప్తతో పలికి, విశ్వయోగం"అని ఈ గ్రంథానికీ
రణం చెయ్యటం ఈ విషయాన్ని మనకు ధృవపరుస్తున్నది.
గురుచరిత్ర"లో యోగసాధన, శాంతి ప్రేమదాయిలో
సాధనా రహస్యాలు" అనే రెండుఅధ్యాయాలలో
చెప్పిన విషయాలకు వివరణాత్మకమైన వ్యాఖ్యాన
ాష్యగ్రంథంగా, విశ్వంజీ, శ్రీవిశ్వయోగిగా పరిణామం
ానికి హేతువైన యోగ సాధనను విస్పష్టంగా వివరించే
ోగ గ్రంథంగా, ఈయోగగ్రంథం వెలువడింది. పూర్వ పద్ధ
ని క్లిష్టతను తొలగించి యోగాన్ని సామాన్యులకు గూడా

ించి, ఆచరణయోగ్యం చేయాలన్న సత్సంకల్పంతో, శ్రీ శివ
మ ప్రోత్సహించి, విశ్వయోగి ఆత్మేశ్వరుడై శ్రీశివగుప్తద్వారా
ంథాన్ని లోకానికి అందిస్తున్నారు. శ్రీ విశ్వయోగి విశ్వంజీ
గహానికి ఇంతగా పాత్రుడైన, కారణజన్ముడైన, శ్రీ శివగుప్త
ధన్యమైంది.

"తస్మాత్ సర్వేషు కాలేషు యోగయుక్తో, భవార్జున"
మానవులందరిని ఉద్దేశిస్తూ గృహస్థుడైన అర్జునుడికి శ్రీ కృష్ణ
ాత్మ ఈ యోగాన్ని ఉపదేశించిన విషయం మనం జ్ఞాపకం
కొని, సర్వకాల, సర్వావస్థలయందు ఈ విశ్వయోగాన్ని
అనుష్ఠించడం కనుక చేస్తే ఐహికాముష్మిక సౌఖ్యా
కరతలామలకం చేసుకోగలమనటంలో సందేహంలేదు

ఈ "విశ్వయోగం" గ్రంథ రచనకు శ్రీశివగుప్తను ప్రేరే
, దివ్యాశీస్సులందించి, తమ కారుణ్యామృత ధారలుకురిపించి
పట్టానికి అభిషిక్తుణ్ణైతే కావించారు. అలనాడు శ్రీవిశ్వ
గి విశ్వంజీ. ఆత్మదర్శనంచేసి "శ్రీశివయోగిగా, ఎప్పుడు
ామం చెందుతాడో? మరి—మాశ్రీశివగుప్త. ఆ మధుర మస్పృణ
సుముహూర్తం కోసంవేయికళ్ళతో నిరీక్షిస్తున్నాను. అనర్ఘమైన
విశ్వయోగం విశ్వంలో సమత, సమైక్యతలను పెంపొందించి,
మానవ కల్యాణానికి పూలబాట వేయగలదని ఆశిస్తున్నాను.

శుభం భూయాత్!

సర్వేజనాః సుఖినోభవంతు.

అభినందనలు

శ్య వంశక్షీరవార్ధి చంద్రుండవై
మించి సత్కళ లభ్యసించినావు
ఘవేంద్రస్వామి రమణీయ సంస్తోత్ర
"కల్పవృక్షము" నెలకొల్పినావు
మతీయని తేటతెల్గులో "బ్రహ్మవై
వర్త పురాణంబు" వ్రాసినావు
ద్భుతంబగు "హనుమద్భాగవతకృతి"
ముద్దుముద్దుగ తీర్చిదిద్దినావు
ముట్టుపల్లి" యింటి మాణిక్య దీపమై
లుగు కృతుల పుటలు విప్పినావు
దు కృతులు మాననీయంబులై మేలు
యు ప్రజకు సుబ్బరాయ సుకవి! !
ంరాశర్య పవిత్రగోత్రభవుడై, భక్తి ప్రపుల్లాత్ముడై
ారాచారవిచార ధీరమతియై, సాహిత్య సౌభాగ్య లీ
ారత్నాకరమానసుండగు మహాలక్ష్మి జగన్నాథపూ
ారాజీవము సుబ్బరాట్కవి సమస్త శ్రేయముల్
గాంచుతన్!!

"కరుణశ్రీ"

"మహాకవి" జంధ్యాల పాపయ్య శాస్త్రిగారు

గవంతు చెంతకు భక్తుల జేర్పంగ
సాగెడి నౌకయే యోగవిద్య;
త్వ రహస్యమ్ము వివరింప జేసెడి
యోగ్య మంజూషయే యోగవిద్య;
కకు పరమార్థసాధకు గావించు
యుక్తమౌ మార్గమే యోగవిద్య;
జీవితమ్మును, జాగృత మ్మొనరించు
బాగైన కిరణమే యోగవిద్య;

థ రూపాన ఆ విద్య నందరకును
యోగీంద్రు కరుణచే విశదపరచు
పల్లి సుబ్బారాయ మాన్యు డితడు
తరంబైన సత్కీర్తి గాంచుగాక!

డా. జంధ్యాల జయకృష్ణ బాపూజీ.
రీడర్, ఆంధ్రశాఖ
హిందూ కళాశాల, గుంటూరు

రచయిత పరిచయము

: మట్టుపల్లి శివసుబ్బరాయగుప్త

ు : విక్రమనామ సంవత్సర ఆశ్వయుజ శుద్ధ అష్టమి
ది. 8-10-1940.
(దుర్గాష్టమి పర్వదినము)

ుము : గుంటూరు.

ు : పారాశర్య

నకులు ; శ్రీమతి వేంకట మహాలక్ష్మమ్మ
శ్రీ జగన్నాథం

్యాసము : హిందూకళాశాల, గుంటూరు. – బి.కాం

; వ్యాపారము

ులు : గ్రంథరచన, విశ్వయోగము, ఆధ్యాత్మిక పురాణ ప్రవచనము.

ాషా పరిచయము : సంస్కృతము, హిందీ, ఇంగ్లీషు.

ముద్రిత గ్రంథములు

1) సారసంగ్రహము 2) హనుమద్భాగవతము 3) శ్రీ ంద్ర కల్పవృక్షము 4) శ్రీ మదాంధ్ర బ్రహ్మ వైవర్తమహా ములో బ్రహ్మఖండము, ప్రకృతి ఖండము, గణపతిఖండము, ష్ణజన్మ ఖండము (పూర్వోత్తర భాగములు) కవచస్తోత్ర మంజరి, 6) విశ్వయోగము-1 (నీలోకి నీపయనము)

ఇతర విశేషములు

అనేక సభలతో ఆధ్యాత్మిక విషయములను గూర్చి ప్రసం రు. రెండున్నర సంవత్సరముల కాలము శ్రీశ్రీశ్రీ వాసవ ాపరమేశ్వరీ దేవస్థాన ప్రాంగణము (గుంటూరు)లో వీవీ చిన శ్రీమదాంధ్ర బ్రహ్మవైవర్తమహా పురాణమునకు వ్యాఖ్యా ిసారు.

ఆత్మనివేదనము

"జరాదర్శిత పంథానాం ప్రచండ వ్యాధిసైనికమ్
మృత్యుశత్రు రధిష్ఠోఽసి త్రాతారం కిం నపశ్యసి"॥
(గరుడపురాణం)

వార్ధ్యక్యము దారిచూపించగా, ప్రచండమైన వ్యాధులనే లు ఆక్రమించుచుండగా, మృత్యువవే శత్రువు పట్టుకొన ఁండగా, ఇంకనైనను రక్షించు వానిని గూర్చి నీ వెందుకు చవు ?

అజ్ఞానమే ఈప్రపంచంలోని దుఃఖము లన్నింటికీ మూలము. జ్ఞానమును పోగొట్టుకొన్నవాడే సుఖవంతుడు. పచ్చికుండ కరిగి పోవు చున్నట్లు కాలము క్షణక్షణము క్షీణించి పోవు), మృత్యువు క్షణక్షణము నిన్ను సమీపించుచున్నది హాకాల ప్రవాహమును దాటుట ఎవ్వరి తరము కాదు. ఈ మును గమనించి రేవు చేయవలసిన కార్యమును మనము యవలెను. నేడు చేయవలసిన కార్యమును ఇప్పుడే చేయ (ఇట్లు ఎప్పటి కార్యములు అప్పుడే చేయుటయే "సహజ ప కర్మయోగము" (విశ్వయోగము) అనబడుతుంది.

అశాంతికరమగు ఈ ప్రాపంచిక వాతావరణములో పడివున్న ఆత్మానాత్మ వివేకముద్వారా, ప్రాణ యోగముద్వారా విశ్వ మార్గాన్ని అన్వేషించవలెను. మాంసము నపేక్షించు ముగాలమును చూడనట్లువిషయసుఖముల నపేక్షించుజీవుడు బాధలను చూడలేకున్నాడు. కావున ఇప్పటికైనను మాన గాహానిద్ర నుండి మేల్కొని, క్షణమైననూ వ్యర్థముచేయక

ాన వైరాగ్యములను చేబట్టి, సహజ యోగమును ఆధారము
, అనిత్యములగు దృశ్యపదార్ధములపై రాగము నుంచక,
బ్రహ్మ పదార్థమును గూర్చియే ఆలోచించుచూ, దానిని
ార్గమైన "విశ్వయోగము"ను అనుష్టించి జీవితమును
ు చేసుకొన వలెను. ఈ ఆ కాంక్షతోనే ఈ గ్రంథమును
మంచుతున్నాను.

సంవత్సరం క్రితము" విశ్వయోగము మొదటిభాగమైన "నీ
పయనం" అనే గ్రంథమును పాఠకలోకమునకు సమర్పించు
ు. "ఈ విశ్వయోగం" గ్రంథం మొత్తం 11 భాగాలుగా,
వత్సరాలలో, నా అనుభవాలతో, యోగసాధనా రహస్యా
పతి వ్యక్తి అర్థం జేసుకొని యోగము అభ్యసించటానికి
వెలువరించాలని నా ఉద్దేశము. విశ్వయోగం రెండవ
్ ఈ "నీలోకి నీ అవలోకనం" అనే గ్రంథములో నా
ంవత్సరాల యోగసాధనా రహస్యాలను పొందుపరచి వెలు
ుం జరిగింది. ఈ గ్రంథాన్ని ఎల్లరూ చదివి, తమ జీవితా
ుమయం జేసుకొని ఆత్మానందంలో ఓలలాడగలరని విశ్వ
ను.

ఒక ముఖ్యవిషయము మనవి చేస్తున్నాను. ఈ ప్రపంచము
నగా ప్రజలకు-ఒక గొప్ప అపద రానున్నది. ప్రతి 5 వేల
్రాలకు ప్రకృతి ఏదో ఒక వంకతో, అధికముగా ఉన్న
మ తగ్గిస్తూ ఉంటుంది. షుమారు 5 వేల సంవత్సరాలనాడు
ఁ జనాభాలో 90%నశించింది. అదిజరిగి 5 వేల సంవత్స
నే అయింది. ఇప్పుడు జనాభా విపరీతంగా పెరిగిపోయింది

శాబ్దము ఆఖరుకు భారతదేశ జనాభా 100 కోట్లు దాటబో
ది. ఎకనామిక్స్‌లో విద్యార్థులకు "మాల్‌థూజియిన్‌థీరీ",
ారు. ప్రపంచంలో విపరీతంగా జనాభా పెరిగిపోయినప్పుడు
ే ఆ పెరిగిన జనాభాను ఏదోవిధంగా తగ్గించి వేస్తుంది. ఇది
ు ఖర్మము. 1999వ సంవత్సరములో ఈ కార్యక్రమము
లె 2010 వరకూ కొనసాగుతుంది. ఈ పదకొండు సం
ాల కాలంలో విపరీతంగా జననాశనము జరుగుతుంది
) సంవత్సరం నాటికి ప్రపంచ జనాభాలో 10% మిగులు
. అపుడు యోగులు ఈ ప్రపంచాన్ని పరిపాలిస్తారు.
న ప్రజలు యోగసాధనచేస్తూ, ఏలాంటి ఈతిబాధలు లేకుండా
ధ్యాగ్రస్తులు కాకుండా, ఐకమత్యంతో సహ జీవనం చేస్తారు.
పపంచ చరిత్రలో సువర్ణ యుగం అవుతుంది.

రాబోవు విపత్కర పరిస్థితుల నుండి మనల్ని మనం రక్షించు
ంటే ఈ విశ్వయోగసాధనమే శరణ్యం. ఉ యోగసాధన
యంతో అనేక మానసిక, శారీరకవ్యాధులను మనం సులువుగా
ు జేసుకోవచ్చు. సంపూర్ణారోగ్యం పొందవచ్చు మన
్యలు ఈ యోగాన్ని అనుష్ఠించే అన్నిరుగ్మతలను తొలగించు
ారు. ఈ యోగసహాయంతో మనశరీరాన్ని, మనస్సునూ,
ు రోగరహితంగా జేసుకొని, మనప్రాణాన్ని (మనస్సును)
తత్వం (పరమాత్మ వైపు) సంచాలనం చేయిస్తాం. ఈ
యోగ సాధన చాలా సులభమైంది.

ఈ విశ్వయోగాన్ని సాధన చేసుకొనుటకు నాకు ఈ దేహాన్ని
దించిన మా తల్లిదండ్రులు శ్రీమతి మట్టుపల్లి వేంకటమహా
ుమ్మ, శ్రీ జగన్నాథంగార్లకు నేను అజన్మాంతం ఋణపడి

ప. మరలజన్మఅంటూ ఉంటే, వీరేనాతల్లిదండ్రులుకావాలని
ంటున్నాను. దానశీలులూ, జ్ఞాన వైరాగ్యసంపన్నులూ,
మూర్తులూ, భగవద్భక్తి పరాయణులూ అయిన వామాతా
అనుగ్రహంవల్లనే నాకీ యోగ గ్రంథం వెలువరించే మహా
కలిగిందని చెప్పటానికి గర్విస్తున్నాను.

నిత్య యోగాభ్యాస నిరతులైన నా పితృపాదులు పూజ్యశ్రీ
థంగారు 26-10-93వ తేదీనాడు అనంతవిశ్వంలోకి పయ
ప. విశ్వాత్మలో విలీనమైనారు. వారు తమజీవితకాలంలో
ధివ్యాధులకు గురికాకుండా, ఎట్టి మానసిక చింతలు లేకుండా
క జీవితంగడిపి, విద్యుక్తధర్మాన్ని నిర్వహిస్తూ, పరోపకారం
తమ 83వ యేటఅనాయాసంగా దేహత్యాగంచేశారు. ప్రాణం
తున్నప్పుడు ఆయన శ్రీ విశ్వయోగి విశ్వంజీ తమకు ఉప
న "ఓం శ్రీ సాయిరాం గురుదేవదత్త" మంత్రాన్ని జపిస్తునే
రు. ఆయన ఇక రెండు గంటలకు దేహాన్ని త్యజిస్తా రనగా
త్తాత్రేయ స్వరూపులైన శ్రీ విశ్వయోగి విశ్వంజీ స్వయంగా
ు. ఆయన ఆరోగ్య విషయం పరామర్శించారు. మా
గారు శ్రీ విశ్వయోగి విశ్వంజీ పాదపద్మాలకు భక్తిశ్రద్ధలతో
్కరించారు. శ్రీ విశ్వయోగి పవిత్ర కరస్పర్శకు ఆయన
ు పులకించింది. మహానందాన్ని పొందారు. శ్రీ విశ్వయోగి
ి కొద్దిసేపటికే ఆయన సంతృప్తిగా ప్రాణం వదిలారు. పరమ
ముూర్తి నా పితృదేవుల జన్మ చరితార్థమైంది.

నా తల్లిగారు శ్రీమతి వేంకట మహాలక్ష్మమ్మగారు నా చిన్న
లో భగవంతుని లీలలను కథలుకథలుగా వర్ణించి చెప్పింది. ఆ

్యవహారములలో, శీలసంపదలలో, ధర్మాచరణముతో నాకు
ంనో శిక్షణ ఇచ్చింది. నా మనస్సు ఆధ్యాత్మికం వైపు,
్తి మార్గం వైపు మరలడానికి ఆమెయే ప్రధాన కారణం. నా
గారి ప్రవర్తనే నాకు మార్గ దర్శకమైంది. నియమ నిష్ఠలతో
గడపటం, పరోపకారం చెయ్యటం మొదలైనవి ఆయన్ను
నేను నేర్చుకొన్నాను. ఆ పుణ్యమూర్తిని ఈనాడు మా
నూ, శ్రీ విశ్వయోగి విశ్వంజీ సద్గురు మహారాజ్‌లోనూ
ం, ఊరట చెందుతున్నాను. నా జీవితాన్ని సంస్కరించి
ాధనవైపు మరలేటట్లు సంసిద్ధం చేసిన నా పితృ దేవుల
్మృతికి ఈ "నీలోకి నీ అవలోకనం" అనే ఈ గ్రంథాన్ని
ంచేస్తున్నాను.

నా పూర్వపుణ్య విశేషముచేత విశ్వయోగమును, నేను పొంద
ు. ఈ యోగాన్ని పొందటానికి యోగేశ్వరేశ్వరుడైన
వదత్తా పలు గురు స్వరూపాలతో నన్ను అనుగ్రహించి ఈ
విద్యను నాకు ప్రసాదించాడు. ప్రథమ గురువై, ఈయోగ
ు ఆవిర్భావమునకు మూలాధారశక్తియై, ఈ గ్రంథాన్ని
ుటకు వలసిన శక్తియుక్తులను నాకు ప్రసాదించుటేగాక
స్ను"లను వర్షించిన సచ్చిదానంద సమర్ధ సద్గురుమహారాజ్
విశ్వయోగి విశ్వంజీకీ, కుండలినీ బ్రహ్మవిద్యను వాత్స
నాకు అనుగ్రహించుటేగాక "విశ్వయోగాభినందనలు"వెలి
్ బ్రహ్మశ్రీ గారపాటి సత్యనారాయణ వరప్రసాద్‌గారికీ,
ను అంతర్ముఖం చేసుకొనే ప్రాణాయామాన్ని బ్రహ్మవిద్యను

ఉరవకొండలోని అచ్యుతాశ్రమ ఆచార్యులు శ్రీ సీతారాం
పలు యోగ రహస్యాలను కరతలామలకం జేసి "యోగ
ం నేర్పిన శ్రీ జి. తిరుపతి రెడ్డిగారికీ ఈ గ్రంథావిష్కరణ
మయంలో భక్తి పూర్వక సాష్టాంగ దండ ప్రణామములు
స్తున్నాను. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిన దత్తగురు
గాలుగా వారినందరినీ సంభావిస్తూ, ఆ యోగేశ్వరేశ్వరుడు
జూపిన అనుగ్రహానికి పరవశిస్తూ అంజలిఘటిస్తున్నాను.

ఈ గ్రంథరచనకు నాకు ముఖ్యంగా శ్రీస్వామి ప్రణవా
మహారాజ్‌గారి శ్రీమద్భగవద్గీత అవతరణిక. శ్రీ అచ్యుత
ద్రుల బోధలు, స్వామిరామ రచించిన "పాత్ అఫ్ ఫైర్
లైట్" అనుగ్రంథాలు ఎంతగానో తోడ్పడినవి. ఆమహాయోగి
కు నా హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనలు వెల్లడిస్తు

దత్తప్రభువు దయవలన- రెండు సంవత్సరముల క్రితం-
ప్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసి, పదవీవిరమణ చేసి,
హమునకు చేరిన పూజ్యులు శ్రీ జి వి.యల్.యన్. విద్యా
శర్మ యం. ఎ. గారి పరిచయభాగ్యము నాకు లభించినది.
విద్యాసాగరశర్మగారు శ్రీసాయిదత్తోపాసకులు. సుప్రసిద్ధ
, పండితులు, విమర్శకులు, "సరససాహితీ చరణ చారణ
ర్తి" ఇత్యాది బహుబిరుద భూషితులు. నిగర్వులు. నిరాడం
ం. విశేషించి వారు శ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్‌కు
లు. ఈ స్వల్పకాల పరిచయంలోనే వారునాకు ఆత్మీయు

ారు. వారు నాపై, నాకుటుంబముపై చూపెడి ప్రేమవాత్సల్యా
ంకు అవధిలేదు. నా 'విశ్వయోగం' గ్రంథరచన అనాయాస
గా జరుగుటకై గురుదేవదత్త వారిని నాకుదత్తము చేసినాడను
కుచున్నాను. శ్రీ విద్యాసాగరశర్మగారు "నీలోకి నీపయనం"
చి, నా భుజముతట్టి ప్రశంసించి, ఈ గ్రంథరచనకు ఎంతగానో
ి ప్రేరేపించుటేగాక, ఈ గ్రంథముద్రణసమయమున ప్రూఫులు
ట మొదలైన కార్యభారము వహించి, తగుసలహాల నొసగి
ం ఉత్సాహశక్తియై, ఎన్నోవిధముల సహాయపడి, సదయులై
'్వయోగానుశీలనం' గూడా కావించారు. వారి అవ్యాజవాత్స
నికీ, నాపై చూపించిన ఆత్మీయతకూ నిర్భరానందముతో కృత
పూర్వకముగా కైమోడ్పు ఘటిస్తున్నాను.

బహుగ్రంథ ప్రణీత, ఆప్తమిత్రుడు బ్రహ్మశ్రీ జన్నాభట్ల
దేవశాస్త్రిగారు ఈ గ్రంథ రచనలో, భాషా విషయకముగా
అనేక విధముల తోడ్పడినాడు. ఆస్నేహార్ద్రశీలికి హృదయ
్వక హార్దిక నమస్సుమాంజలులు సమర్పిస్తున్నాను.

నా నిత్య యోగాభ్యాసమునకూ, ఈ గ్రంథ రచనకూ ఎట్టి
కములు కలుగకుండా, సహనశీలయై, అనేక విధముల నా
కు వీలు గల్పించి ప్రోత్సాహ మిచ్చుచూ, సహకరించిన నా
ి శ్యామ సుందరికీ, మా కుమారులకూ, కుమార్తెలుగా మెల
నా ప్రేమాభిమానములు చూరగొన్న కోడళ్లకూ (చి॥ యదు
సంగధామ్, చి॥ల॥సౌ॥ సత్యసునీతలకూ, చి॥ శ్రీనివాస్ శరణ్
సౌ॥ శ్రీ పద్మావతులకూ, చి॥ నాగమల్లికార్జున్, చి॥ల॥సౌ
ాణులకూ) యోగేశ్వరేశ్వరుడు ఆయురారోగ్య ఐశ్వర్యము

సహజ నిష్కామ కర్మయోగాభిలాషనూ ప్రసాదించాలని
ౕన్నాను.

ఎందరో యోగులు, యోగసాధకులు, పాఠకులు 'విశ్వ
' ప్రథమ భాగం "నీలోకి నీ పయనం" గురించి ప్రశంసిస్తూ
దనలు నాకు వెల్లడించారు. నా కృషిని ప్రశంసిస్తూ ఎన్నో
వ్రాసారు. ఆ మహానుభావులందరికీ హృదయపూర్వకంగా
తలు తెలియ జేస్తున్నాను.

ఈ గ్రంథమును చదివి, యోగము నేర్చుకొనవలయునని
నను అభిలాష కలిగినచో, అట్టివారు నా అడ్రస్సుకు వచ్చి,
కలసి, తగు సలహాలు స్వీకరించి యోగాభ్యాసము చేసుకొన
నని తెలుపుచూ, ఇందుకు నేనెల్లప్పుడూవారికి అందుబాటులో
గలనని సవినయముగా మనవిచేయుచున్నాను.

"ప్రమాదో ధీమతామపి". ఈ గ్రంథమునందెన్నియో
దము లుండి యుండవచ్చును. సహృదయులైన పాఠకులు
ంచగలరని భావిస్తున్నాను. పరమయోగుల, మహాత్ముల
నలను గ్రహించి రాబోవు ముద్రణలో ఆ దోషములను సరి
ంలను.

విశ్వయోగము ప్రథమభాగమువలెనే ఈద్వితీయభాగముకూడా
ంల నలరించి,యోగాసక్తిని లోకములో పెంపొందించగలదని
శ్వాసము.

ఓం శ్రీ సాయిరాం గురుదేవదత్త.

ఇట్లు
యోగిజన విధేయుడు
మట్టుపల్లి శివ సుబ్బరాయ గుప్త

అభిప్రాయములు

విశ్వయోగం - 1 (నీలోకి నీ పయనం) గురించి పాఠకులు
ఇచ్చిన కొన్ని అభిప్రాయాలను ఈ క్రింద ప్రచురిస్తున్నాము.)

జీవజగత్తు లది అవినాభావ సంబంధం. వ్యష్టిలో ఉన్నదే ష్టిలోనూ ఉన్నది. సమిష్టిలో ఉన్నదే వ్యష్టిలోవూ ఉన్నది ష్టి ప్రపంచం యొక్క రహస్యాన్ని కనుక్కోడానికి, వ్యష్టి న జీవుడు, తనలోకితాను పయనించి తన్నుతాను చూచుకొంటే వని వేదాంతం చెబుతుంది.

బాహ్య ప్రపంచం నాలుగంశములో ఉన్నది – దేశము, ము, నిమిత్తము, వస్తువు. ఈ నాలుగు పరిచ్ఛేదాలతో న ప్రపంచాన్ని జీవుడు పరికించే సమయంలో టి ఏర్పడుతుంది జ్ఞాత-జ్ఞేయము-జ్ఞానముగా.....

జీవుడు బాహ్యప్రపంచంలోకి తొంగి చూడడానికి కారణం కి లోపల నుండి వచ్చే ప్రేరణల ఒత్తిడి. ఇచ్ఛాద్వేషాలనే. ద్వాలు పూర్వవాసనల ననుసరించి రాగా, బాహ్యఅనుభవాలు ఃఖాల నివ్వగా ఈద్వంద్వాలలోఇరుక్కొని అతడిఅంతరంగం ంటి మధ్య ఊగులాడుతుంది.

ఈ రెంటికీ వెనకాల ఉన్నది ఏకమైన, అనంతమైన, అద్వ న పరమాత్మ. ఆ స్వయం ప్రకాశ చైతన్య రూపం యొక్క బింబమే జీవుడై, ద్వంద్వాలు, త్రిపుటి, చతుర్విధ పరిచ్ఛే సో బంధితుడై ఉన్నాడు.

బహిర్ముఖుడై, ఇలాబంధితుడైన జీవుడిది అజ్ఞానం, సరైన న్న సంపాదించి అంతర్ముఖుడై, లోనికి పయనం సాగించితే

గా ముక్తుడౌతాడు. లోనికి పయనిస్తున్నకొద్ది స్పందన తగ్గి
ది. మనస్సు శాంతించుతుంది. కేంద్రానికి చేరినపుడు
మైన చైతన్య స్ఫూర్తిగా నిలచిపోతుంది.

లక్ష్యం ఒకటే అయినా అంతర్ముఖ పయనానికి మార్గాలు
. సర్వులలో శ్వాసగా, బ్రహ్మాండాన్ని ఆడించే ప్రాణ
ఉన్న సూత్రాత్మని ఉపాసించి పరమాత్మను శ్వాస నిరోధం
చేరేమార్గాన్ని శ్రీమట్టుపల్లి శివసుబ్బరాయ గుప్తగారు స్వాను
తో చక్కగా వివరించారు. అనేక జన్మల సాధనా ఫలితంగా
ప్తమైన సిద్ధి అయనది! శారీరఆరోగ్యానికి, మనశ్శాంతి
తోడ్పడే మార్గం ఇది.

సద్గురువుల సుశిక్షణలో జిజ్ఞాసువులైన వారు ఈ అంతర్ముఖ
ాన్ని కొనసాగించి తమగమ్యాన్ని చేరుకొందురుగాక !

స్వామిని శారదా ప్రియానంద
చిన్మయాశ్రమము,
త్రికోట, కోటప్పకొండ

2. I am glad That you have made a lot of progress
s field. we are proud of you.

—Sri P. V. R. K. ప్రసాద్, ప్రైమ్‌మినిష్టర్‌గారి
ఇన్‌ఫర్మేషన్ అడ్వైజరు, న్యూఢిల్లీ.

I am very happy to say that I have gone through
book in Which you have highlighted so many things
y. This book is very good in nature.

—యం.డి. హుస్సేన్, షియాఅసోసియేషన్ వ్యవస్థాపకుడు.
మచిలీపట్నం

బ్రహ్మవిద్యాఉపాసకులైనమీరు లోకం తరించటానికి "నీలోకి
ఁనం" విశ్వయోగం రచించారు నేను 33 పర్యాయములు
ాగ గ్రంథాన్ని పారాయణచేస్తాను.

స్వామి శివానందసరస్వతి, స్వర్గాంమం–గీతాభవన్
ఋషీకేశ్-హిమాలయాస్

యోగమునుగూర్చి ద్రాక్షాపాకమున తెలియ చెప్పిన మీ
క్తనకు నాధన్యవాదములు. ఈ షణ్మాత్ర ప్రవేశము లేని నా
కు కూడా అర్ధమగురీతిని యున్నది మీ రచన.

– శ్రీ వి యస్.యన్. మూర్తి, తణుకు.

I am Impressed verywell by the book "నీలోకి నీ పయ
విశ్వయోగం)

–శ్రీ పి. ధనుంజయ, కాటారం, కరీంనగర్ జిల్లా.

ం వ్రాసిన "నీలోకి నీపయనం" అను గ్రంథము చాలా వివుల
శైలిలో బాగుగా ఉన్నది. అధ్యాత్మిక ఉన్నతికి సులభమైన
ములు వివరముగా, బాగుగా అర్ధమగుచున్నవి.

శ్రీ జి శ్రీరామ్మూర్తి, కొప్పూరావూరు.

ఈ గ్రంథము అధ్యాత్మిక మార్గములో నున్నవారికి, జిజ్ఞాసు
ఇంట ఉండ దగ్గ అధ్యాత్మిక అణిముత్యము.

శ్రీ భాస్కర పంతులు, మన్నూరు, రాజంపేట.

మీరచనా విధానం చాలాబాగుంది. చిన్నచిన్న పదాలతో
 గ్రాహ్యంగా, ముచ్చటగా ఉన్నది. యోగాభ్యాసం చేయ
ల్పించినవారికి ఉపయుక్తంగా ఉన్నది ఆరోగ్యానికీ, సుఖజీవ

ఉపయుక్తంకాగలఅనేక యోగాభ్యాసాలున్నాయి. లోగడనేను యోగాభ్యాసగ్రంథాలు చదివాను మీగ్రంథం దేనికీతీసిపోదు నాకూడా ఉన్నది.

శ్రీ దరువూరి వీరయ్య గుంటూరు.

ప్రింటు చక్కగా ఉన్నది భాషాశైలి బాగుగా ఉన్నది. పుస్త ందలి విషయములు ఇంతకుముందు తాము వ్రాసిన విషయ కంటే మెరుగుగా ఉన్నవి. పుస్తకములోని హెడ్డింగ్సు సెలక్ష కొని సాధ్యమైనంత చక్కగా వివరించినారు.

స్వామిసీతారాం, అచ్యుతాశ్రమం, ఉరవకొండ.

మీరు మీ గ్రంథంలో వెలువరించిన భావములు వర్ణనాతీత అన్నియోగములు విశదీకరించినారు శ్రీఅచ్యుత యోగుల ముద్రలను ముఖచిత్రంగావేయుట ముదావహము........ ... ఈ కట్టలేని గ్రంథ రాజమునుయోగసాధకులకు అందజేసి మీరు లైనారు.

శ్రీ నరసింహారావు, గుణదల

The Telugu book "నీలోకి నీ పయనం" really took o the depths of my heart.

శ్రీ ద్రోణంరాజు వెంకటేశ్వర్లు, లింగంపల్లి,
హైదరాబాదు

I happened to read your book and found it very l in Spiritual persue

బి. రమాదేవి, విశాఖపట్నం.

విషయసూచిక

ఆత్మావలోకనము	—	1
దేహత్రయ విజ్ఞానము	—	21
విశ్వ నిర్మాణ రహస్యం	—	54
స్థిరం - సుఖం - ఆసనం	—	68
యోగనిద్ర	—	77
అమృతయోగము	—	96
అంతరాత్మన స్వారాజ్ఞవము	—	112
బ్రహ్మ విద్యాసారము	—	138
కుండలిని భువనేశ్వరి	—	165
ఇంద్రియ విజయం	—	188
విశ్వయోగ ధ్యానము	—	207
శుద్ధ పత్రిక	—	229

చిత్రసూచిక

రచయిత తల్లిదండ్రులు	—	3
స్థూలసూక్ష్మ కారణదేహాలు	—	33
పంచప్రాణాలు	—	177
కుండలినీ భువనేశ్వరి	—	169
కుండలినీ బ్రహ్మవిద్య	—	207

ఆత్మావలోకనం

హస్రారే మహాపద్మే కర్ణికా ముద్రితా చరేత్
త్మా తత్రైవ దేవేశి కేవలం పారదోపమమ్
ూర్యకోటి ప్రతీకాశం చంద్రకోటి సుశీతలమ్
తీవ కమనీయం చ మహాకుండలినీయుతమ్
స్య జ్ఞానోదయ స్తత్ర ఆత్మసాధక ఉచ్యతే ॥

(ఆగమ సారం)

హస్రారంలో - సహస్ర దళ మహా పద్మము లోపల-పాద
ంగా, దేనికి అంటకుండా, స్వచ్ఛంగా, నిర్మలంగా,
ోట్ల సూర్యుల ప్రకాశంతో, కోటానుకోట్ల చంద్రుల చల్ల
భాసిస్తూ మూల ప్రకృతి మహాకుండలినీ భువనేశ్వరితో
ానమై యున్న "ఆత్మ"ను దర్శించి తెలుసుకున్న వాళ్ళను
ధకులు" అంటారు. ఆత్మ సాధకులు జీవన్ముక్తులు.

ాన్నవుడికి పరమాత్మను చేరుకునే మార్గాన్ని
వాడే నిజమైన గురువు. భగవంతుణ్ణి చేరటానికి అనేక
ప మనపూర్వ సాధకులు సూచించారు. అన్ని
ో సుగమమైన మార్గం "సహజ నిష్కామ కర్మయోగ
నేటి మానవుడు నేత్రము లున్న గుడ్డివానివలె ఈ
లో అటూ ఇటూ పరిభ్రమిస్తూ ఉన్నాడు. కానీ భవ
తరించే మార్గమేమిటో కనుక్కోలేక పోతున్నాడు. ఈ
స్పష్టం కావటానికి ఒక సంఘటన మీ ముందుంచుతాను.

'ధవనేత్రం (జ్ఞానసేత్రం)

పూర్వం అవివేకు డనే వాడొకడుండేవాడు. కొన్ని అనారోగ్య ములవలన, పసితనములోనే వాని కళ్ళు పోయినవి. అట్లాగే డ్డి తనముతో వాడు జీవనం చేస్తూ, పెరిగి పెద్దవాడైనాడు కి "సుజ్ఞాని" అనే మిత్రుడు ఒక డుండేవాడు. ఒకనాడు ు సూర్యోదయ సౌందర్యాన్ని గురించి అవివేకునివద్ద గొప్పగా చాడు. కానీ అతడు ఏ కాంతిని గురించి, ఏ సూర్యోదయం చి చెబుతున్నాడో అవివేకుడికి అర్థం కాలేదు.

అవివేకుడు – నేను నీవు చెప్పే కాంతిని నా చెవులతో విన ? సుజ్ఞాని – వినలేవు. ఎందుకంటే సూర్యకాంతి ఎలాంటి ం చెయ్యదు. అవివేకుడు – దానిని రుచి చూసి తెలుసుకో నా ? లేదా స్పర్శద్వారా గ్రహించవచ్చునా ?

సుజ్ఞాని :- దానిని రుచి ద్వారా గానీ, స్పర్శ ద్వారా గానీ, ద్వారా గానీ, తెలుసుకోవటం అసాధ్యం.

గుడ్డివానికి సూర్యోదయ కాంతి ఎట్లా ఉంటుందో తెలుసు నే దృఢ సంకల్పం కల్గింది. ఆసమయంలో బుద్ధభగవానుడు ధర్మ ప్రచారం చేస్తూ ఆ గ్రామానికి వచ్చాడు. గుడ్డివాడు తుని సహాయంతో బుద్ధభగవానుడి దగ్గరకుపోయి తనతీవ్ర ఆకాంక్షను తెలిపి, సూర్యోదయాన్ని చూపించవలసినదిగా నుని ప్రార్థించాడు.

బుద్ధభగవానుడు - వందమంది బుద్ధులైనను గుడ్డివానికి ్యద యమును చూపించలేరు. సూర్యోదయ కాంతిని ఎవరికి నేత్రములద్వారామాత్రమే ! దర్శింపవలసి ఉంటుంది. నా

ంలో నేత్రములను బాగుచేయగల వారున్నారు. నీ సమస్యకు
'ౕరం నీ నేత్రములకు శస్త్రచికిత్స మాత్రమే! ఇట్లాచెప్పి, బుద్ధ
ానుడు ఆ గుడ్డివాని నేత్రములకు శస్త్రచికిత్స చేయించి,
ులను తెరిపించాడు. అప్పుడు అతడు సూర్యోదయకాంతిని
స్వయంగా చూచి ఆనందించి, కాంతిఉన్నట్లుగా ఒప్పు
డు. ఈసత్యదర్శనం కేవలంస్వానుభవంచేతనే సమకూడినది.

ఈకథ నేటి అనేకమంది జీవితాల మాదిరిగా ఉన్నది. నేటి
ు అందరూ "దేవుడు అట్లా ఉంటాడు, ఇట్లా ఉంటాడు"అని
విధములైన వర్ణలను మాత్రమే వింటున్నారు. కానీ
వర్ణలన్నీ గుడ్డివానికి సూర్యకాంతిని గురించి చెప్పి
తున్నవి, ఆధ్యాత్మ విజ్ఞానాన్ని ఎట్లా పొందాలి? తనను
ఎట్లా తెలుసుకోవాలి ? నీలోకి నీపయనం ఎట్లా చెయ్యాలి?
శ్నలన్నింటికి ఒక్కటే సమాధానం కనిపిస్తున్నది, "నీవు
చేసి, నీలోకి నీ పయనాన్ని కొనసాగించి, పరబ్రహ్మ
ని నీ అంతట నీవే దర్శనం చెయ్యాలి. కళ్ళు గుడ్డిగా
ంతవరకూ ఎన్ని విధములుగా సూర్యోదయాన్ని వర్ణించి
ఆ సౌందర్యాన్ని నీవు గ్రహించలేవు. నీ నేత్రాలను బాగు
న్న తరువాతనే, సూర్యోదయాన్ని స్వయముగా చూచిన
కనే ఆ సౌందర్యం నీకు అనుభవంలోకి వస్తుంది. ఈవిధము
'సహజ నిష్కామ కర్మయోగ మార్గం"లో నీవే స్వయముగా
చేసి, నీలోనే ఉన్న పర బహ్మాన్ని నీజ్ఞాన నేత్రం ద్వారా
ర్శించాలి. ఈ సత్యాన్ని బోధించిన వ్యక్తే నిజమైన గురువు.

ఽజ్ఞాన తిమిరాంధస్య జ్ఞానాంజన శలాకయా
క్షురున్మీలితం యేన తస్మై శ్రీ గురవేనమః

అజ్ఞానమనే అంధకారంతో (గుడ్డితనంతో) బాధపడుతున్న
కి "సహజనిష్కామ కర్మయోగ" మనే సాధనా పరికరాన్ని
" మనే అంజనంలో ముంచి, జ్ఞాన నేత్రములను ఆ పరికర
తో తెరిపించి, పరమాత్మనుచేరుకునే మార్గాన్ని దర్శింపజేసే
వే నిజమైన గురువు. అట్టి సద్గురువునకు నమస్కారము.

మనం ఆకాశంలోకి ఒకసారి చూస్తే అనేక నక్షత్ర సమూహా
ం కనబడతాయి. మనలాంటి జీవులూ, మనకంటే విజ్ఞానంలో
గాములైన వాళ్ళూ అసంఖ్యాకంగా ఆ నక్షత్ర లోకాలలో
న్నారు. మనకు కనిపించే సూర్యుడు అతి చిన్న నక్షత్రం.
ర్యుణ్ణి ఆధారం చేసుకుని గ్రహాలు, ఉపగ్రహాలు పరిభ్ర
న్నాయి. మన బ్రహ్మాండానికి-అనగా సౌర మండలానికి-
ర్యుడే ప్రాణము. "అసలు ఈ అనంతమైన సృష్టి ఎట్లా ఏర్ప
? మనము ఎక్కడనుండి వచ్చాము? ఈ మానవ శరీరములో
మనకర్తవ్యమేమిటి? మనగమ్యం ఏది? ఈఅనంతమైనబ్రహ్మాం
లు ఎటాఏర్పడ్డవి? ఎందుకుఏర్పడ్డవి? మొదలగు ప్రశ్నలన్నిం
సమాధానాలు మనము మొదట తెలుసుకోవాలి. ఆ తరువాత
ఎక్కడనుండి వచ్చామో, అక్కడకు తిరిగివెళ్ళే మార్గాన్ని
సుకొని, అక్కడకు ప్రయాణం చేయాలి ఈ విషయమంతా
కి నీపయనం" మొదటి భాగంలో విపులంగా వెల్లడించటం
ంది.

మొట్టమొదట సృష్టి అవ్యక్తములోనుంచి ప్రారంభమయ్యింది.

కామ స్తదగ్రే సమ వర్తతాధి
మనసో రేతః ప్రథమం యదాసీత్

(ఋగ్వేదము, 10-129-4, అదర్వవేదం 19-52-1)

సృష్టికి మొదట అవ్యక్త రూపుడైన పరమాత్మకు ఒక కోరిక
ు) కలిగింది. ఆ సంకల్పమే ఈఅనంతకోటి బ్రహ్మాండము
రిణితి చెందింది ఆయనలో నుండి ఉద్భవించిన సంక
తస్సుగా మారి ఈసృష్టికి ఉపక్రమించింది. అప్పుడు ఆ
్వరుడు రెండు రూపములుగా మారిపోయాడు.

మన్యుః జాయామ్ ఆవహత్

సంకల్పస్య గృహాదధి.

ఈశ్వరుడు ఒక స్త్రీని వివాహము చేసుకున్నాడు. ఆమెను
కల్పమనే గృహమునుండి తెచ్చుకున్నాడు. అనగా ఆయన
మే ఆయన భార్య అయింది. సృష్టికి మొదట ఉన్న ఒకటి
్యంది. ఈ రెండింటి నుండియే సృష్టి ప్రారంభమైంది. పర
సంకల్పశక్తియే "ఆద్యా ప్రకృతి ఈశ్వరి"!

ధునిక విజ్ఞానంలో గూడా "సృష్టికి పూర్వం బ్రహ్మాండము
కమహావిస్ఫోటనం సంభవించి బ్రహ్మాండం పెక్కు నక్షత్ర
ములుగా ఏర్పడిందని చెప్పబడింది, అంటే-అనంతకోటి
ు ఈ బ్రహ్మాండములో ఏర్పడ్డారన్న మాట! ప్రతి సూర్య
రలా విస్ఫోటములు కలిగి గ్రహములు ఏర్పడ్డవి. అట్లా
దే మన భూగ్రహం. మొదట మనభూమి మండుతూ
వలె ఉండెడిది. జగత్పిత మాత సహాయముతో తేజోమయు
లైన జీవులను సృష్టించాడు. వారిలో "అనుభవించాలనే"
ం ఉదయించింది. ఆ సంకల్పం కలగంగానే వాళ్ళు పరమ
మ్నుండి క్రిందకి దిగటం ప్రారంభించారు. వారు తేజోమయ
నందున అగ్ని సంబంధమైన ఈ భూమిపైకి వస్తూ పోతూ
ానికి వీలైంది.

మిధునానాం సహస్రంతు ముఖాత్ సంభవన్మనే,

(శివపురాణం)

నఖస ప్రచ్యుతా నరాః (మార్కండేయ పురాణం)

సృష్టి ప్రారంభంలో దంపతులు జంటలుగా, అసంఖ్యాకముగా కొచ్చారు. వాళ్ళు దైవ సంకల్ప బలముచే అనగా దేవుని ంనుండి ఉద్భవించారు. వాళ్ళు ఈభూమి మీదకు వస్తూ ండేవాళ్ళు. కొంతకాలానికి భూమి చల్లబడిపోయింది. ఆ వ జంటల శరీరములు ఆ చల్లదనముచే ఘనీభవించి స్థూల ములుగా మారి పోయినవి. కానీ వారిలోని బ్రహ్మజ్ఞానంమాత్రం ంగప్పిన నిప్పులా వాళ్ళల్లో ఉండిపోయింది. తాము ఎక్కడ) రావటం జరిగిందో అక్కడకు వెళ్ళే మార్గం ఒక్కమానవదే ోనే నిర్మింపబడిఉన్నది. దానినే 'సహజ నిష్కామకర్మయోగం, అంటారు. పూర్వం ఆదిమ మానవులకు సంకల్పం చేతనే 'నం కలిగేది, తర్వాత పోను, పోనూ వీక్షణ మాత్రంచేతనే, ్పమాత్రంచేతనే సంతానము కలిగేది. తరువాత కాలంలో ్వలన సంతానము కలిగేది ఈనాడు మానవుడికి మైధునక్రియే 'నముకలగటానికి మార్గమైంది. ఆదినుండి మానవుడు సుఖాన్ని ్ని, ఆరోగ్యాన్ని కోరుకుంటూనే ఉన్నాడు. కానీ దుష్ట ్పముల మూలంగా అనారోగ్యం ఆనందమయకోశము నుండి ుదేరి విజ్ఞానమయకోశము, మనోమయకోశము, ప్రాణమయకో ును, తరించి, అన్నమయకోశమునుజేరి, ఆ అనారోగ్యం స్థూల ము వహించి గోచ రిస్తున్నది. మన బాధలన్నింటికీ మన ్పములే (మనకోరికలే) కారణం. మనం ఎక్కడనుండి

ా అక్కడికి చేరుకోవటానికీ, ప్రయత్నించాలి. ఈజీవిత
మనల్ని మనం తెలుసుకొని విశ్వాత్మతో సంబంధం కలి
వాలి. ఇట్లాచేయటాన్నే "యోగ" మంటారు. "ఆధ్యాత్మిక
" అంటారు. అన్నిటికంటే విలువైన విజ్ఞానం ఇదే! నీలోకి
లోకిస్తే, ఈ విజ్ఞానభాండారం యావత్తు నీకు కనిపించి, నీ
తమౌతుంది.

నీ అవలోకనం

పూర్వం "భరతుడు"అనే రాజు అధికారదాహంతో తన సోద
సహితం నిర్జించి చక్రవర్తి అయినాడు. అంతటితో అతని
తీరలేదు. సార్వభౌముణ్ణి కావాలని ఆశించాడు. ప్రక్కన
చిన్న చిన్న రాజ్యాలను, ఒకదానితర్వాత ఇంకోదాన్ని, క్రమ
గా కబళించసాగాడు. చివరకుదక్షిణభారతదేశముపైకిదండెత్తి
అనేకలక్షలమంది మరణానికి కారణం అయినాడు. ఆసమ
సైనికులు శత్రువుల రాజధాని నగరాన్ని దోచుకున్నారు.
నవస్తువులనెన్నింటినో సంగ్రహించి, రాజుగారి మెప్పుకోసం
ఆయనకుసమర్పించసాగారు.

ఒకరోజు భరతచక్రవర్తి నిండు పేరోలగంలో ఉండగా ఒక
ధికారి వచ్చితాళముచేసిఉన్న వజ్రాలు పొదిగిన ఒక బంగా
పెటికను ఆయనకుసమర్పించాడు. ఒకసంపన్నుని గృహములో
టెను అతడు సంగ్రహించి రాజుగారికికానుకగాఇచ్చాడు. రాజు
ఎంతో సంతోషం వేసింది. సభలోని వారంతా "వజ్రము
పొదగబడిఉన్న ఆఅద్భుతమైనపెట్టెలో ఎంతవిలువైన వస్తువు
ంది?" అని ఊహాగానాలు చేయటం మొదలుపెట్టారు. రాజు
లో ఏమున్నదోఆలోచించి చెప్పవలసిందిగా సభనుకోరాడు.
క్కరూ ఒక్కొక్కవిధముగా, తమకు తోచినట్లుగా మణులనీ,

కిక్యాలనీ, రాచరిక సంబంధమైన పత్రాలనీ చెప్పడం ప్రారం
హారు రాజు గారికికూడా దాంట్లో ఎంత విలువైనవస్తువున్నదో
సుకోవాలనే కోరిక కలిగి, దాని తాళం తీయించి, తెరచి
హాడు ఆసుందరమైన బంగారపుపెట్టెలో ధగధగమెరిసిపోతున్న
పీతాంబరం చుట్టబడిన ఒకతాళపత్రగ్రంథం గోచరించింది.
ఏమిటో చూడగా అది "నీలోకిని నీఅవలోకనం"! భరతుని
ర్యమునకు అవధులు లేకపోయింది. "ఇంత భద్రముగా
పరచిన గ్రంథం ఎటువంటిదో?" నని, దానిని చదవడం
ంభించాడు. అప్పుడు ఆయనకుతానుచేసిన తప్పుతెలిసివచ్చింది.
మానవుని ఆకాంక్షకొరకు ఇన్నిలక్షల మంది జీవితాలను బలి
నం ఎంత హేయమో అర్థమైంది. పూర్ణవైరాగ్యం కలిగింది. ఆ
యోగాన్ని ఆశ్రయించి, తన శేషజీవితాన్ని పరమ శాంతితో
గాడు. యోగమార్గములో పయనించి జీవన్ముక్తిని సాధించాడు.
దేవుడైన ఋషభ చక్రవర్తినుండి విశ్వయోగాన్ని క్షుణ్ణంగా
జేసుకొని, జీవిత పర్యంతం సాధనచేసి, జీవిత పరమార్థాన్ని
గ్రంచుకొన్నాడు.

యోగ మార్గంలో పయనించే సాధకులు పదకొండు నియ
ను ముఖ్యంగా పాటించాలి. మన సంకల్పాలన్నీ గమనించి,
తాను శోధించు కోవటం అనగా వివేకము ద్వారా తన
వదలోవి దోషములను గమనించి వాటిని పరిహరించాలి.
సేసిన పాపకర్మలుగానీ, పొరపాట్లుగానీ మరలమరలా చేయ
ఉండాలి. 3 యోగమందు పరిపూర్ణమైన విశ్వాసం కలిగి
లి. 4. ఇంద్రియములను జయించటానికి ప్రయత్నించాలి.
గావం, పరమాత్మచింతనం, సత్యాన్వేషణం, మొదలగు దివ్య
ములు అలవరచుకోవాలి. 5. ఇతరులు, మనపై చూపించే

ధేయతలను చూచి అది తన గొప్పతనమని గర్వించ
ఉండాలి. అట్లా గర్విస్తూ ఉంటే అహంకారం పెరిగే ప్రమాదం
ంది. ఇతరుల ఉదారతను జూచి అది తన సుగుణమనీ, ఇత
లహీనతను గాంచి అదితన బలాతిశయమనీ భావించకుండా
ి. అంటే ఇతరులపొగడ్తకు మనం పొంగిపోకుండా
ి. 6. తనమిత్రులకూ, తనస్నేహితులకూ, తన చుట్టూ ఉన్న
మునకూ యథాశక్తి సహజనిష్కామకర్మయోగాన్ని వివరిస్తూ
ి 7. ఆహార విహారములలో సంయమనంపాటిస్తూ. తన శరీ
ఆరోగ్యవంతం చేసుకుంటూ ఉండాలి 8. ఎవరిపనులువాళ్ళే
ంటూ ఉండాలి. అంటే-మరొకరిపై ఆధారపడకుండా ఉండా
గాట. దీనినే "స్వావలంబనం" అని అంటారు. 9. శరీ
పరిశ్రమ గలది గానూ, మనస్సును సంయమనం కలదిగానూ,
నిత్యానిత్య వివేకము కలదిగాను. అహంకారమును అభి
న్యంగాను చేసుకుని, తనను తాను చక్కదిద్దు కొంటూ
ి. 10. డబ్బుకంటేవస్తువుకూ, వస్తువు కంటే వ్యక్తికీ,
ంటే వివేకానికీ, వివేకం కంటే సత్యానికీ, అధికవిలువ నిస్తూ
ి. జరిగినకాలాన్ని గుణపాఠంగా జేసుకుని, భవిష్యత్తును
బాటగా చేసుకోవటానికి, వర్తమానాన్ని సదుపయోగంచేసు
ఉండాలి. అనగా సహజనిష్కామ కర్మయోగాన్ని చేస్తూ
ి. స్వతస్సిద్ధంగా మనస్సు ఎప్పుడూ చెడ్డదికాదు. ఎవరూ
ష్కకారు. "నా సుఖదుఃఖాలకు కారణం ఇంకెవరో?" అని
తలచరాదు. ఎందుకంటే ఈ జగత్తు జడము. చైతన్య
వైన నీకు ఎట్టి దుఃఖాన్ని అది కలిగించ లేదు సుఖము,
ం, రాగము మొదలైనవాటిని తొలగించటానికే నీకు దుఃఖం

ది. నిన్ను ఉదారునిగా చేయటానికే నీకు సుఖం కలుగు
ది. అందుకని" సుఖదుఃఖాలు రెండూ యోగసాధన సామ
"నని నీవు భావించాలి

నీలోనిసంకల్పం నెరవేరనప్పుడు నీవు దుఃఖపడవద్దు. "నా
